| హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 1వ అధ్యాయము | | Hebrews 1 |
|---|---|---|
| పూర్వకాలమందు నానాసమయములలోను నానావిధములు గాను ప్రవక్తల ద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు | 1 | God, who at sundry times and in **divers** manners spake in time past unto the fathers by the prophets, |
| ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. ఆయన ఆ కుమారుని సమస్తమునకును వారసునిగా నియమించెను. ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెను. | 2 | Hath in these last days spoken unto us by his Son, whom he hath appointed **heir** of all **things**, by whom also he made the worlds; Psa 2:8, Matt 21:38 John 1:3, 1st Cor 8:6, Col 1:16 |
| ఆయన దేవుని మహిమ యొక్క తేజస్సును, ఆయన తత్త్వముయొక్క మూర్తిమంతమునై యుండి, తన మహత్తుగల మాటచేత సమస్తమును నిర్వహించుచు, పాపముల విషయములో శుద్ధీకరణము తానే చేసి, | 3 | Who being the brightness of his glory, and the express image of his person, and upholding all things by the word of his power, when he had by himself purged our sins, sat down on the right hand of the Majesty on high: |
| దేవదూతలకంటె ఎంత శ్రేష్ఠమైన నామము పొందెనో వారికంటె అంత శ్రేష్ఠుడై, ఉన్నత లోకమందు మహామహుడగు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండెను. | 4 | Being made so much better than the angels, as he hath by inheritance obtained a more excellent name than they. |
| ఏలయనగా – "నీవు నాకుమారుడవు, నేను నేడు నిన్ను కనియున్నాను" అనియు, ఇదియుగాక,–నేను ఆయనకు తండ్రినై యుందును, ఆయన నాకు కుమారుడైయుండును" అనియు ఆ దూతలలో ఎవనితోనైన ఎప్పుడైనను చెప్పెనా? | 5 | For unto which of the angels said he at any time, **Thou art** my Son, this day have I begotten thee? And again, **I will** be to him a Father, and he shall be to me a Son? Psa 2:7, Acts 13:33, Heb 5:5 Psa 89:26,27 |
| మరియు ఆయన భూలోకమునకు ఆదిసంభూతుని మరల రప్పించినప్పుడు దేవుని దూతలందరు ఆయనకు నమస్కారము చేయవలెనని చెప్పుచున్నాడు– | 6 | And again, when he bringeth in the firstbegotten into the **world**, he saith, And let all the angels of God worship him. |
| తన దూతలను వాయువులుగాను, తన సేవకులను అగ్ని జ్వాలలుగాను చేసికొనువాడు అని తన దూతలనుగూర్చి | 7 | And of the angels he saith, Who maketh his angels spirits, and his ministers a flame of fire. Psa 104:4 |
| చెప్పుచున్నాడు గాని, తన కుమారునిగూర్చియైతే– దేవా, నీ సింహాసనము నిరంతరము నిలుచునది, నీ రాజదండము న్యాయార్థమయినది. | 8 | But unto the Son he saith, Thy throne, O God, is for ever and ever: a sceptre of righteousness is the sceptre of thy kingdom. Psa 45:6 |
| నీవు నీతిని ప్రేమించితివి దుర్నీతిని ద్వేషించితివి, అందుచేత దేవుడు నీ దేవుడు నీ తోడివారికంటే నిన్ను హెచ్చించునట్లుగా ఆనందతైలముతో అభిషేకించెను | 9 | Thou hast loved righteousness, and hated **iniquity**; therefore God, even thy God, hath anointed thee with the oil of gladness above thy fellows. Psa 45:7 |
| మరియు – ప్రభువా, నీవు ఆదియందు భూమికి పునాది వేసితివి. ఆకాశములు కూడ నీ చేతిపనులే. | 10 | And, **Thou**, Lord, in the **beginning** hast laid the foundation of the earth; and the heavens are the works of thine hands: Psa 102:25 Gen 1:1, John 1:1 |
| అవి నశించును గాని నీవు నిలిచియుందువు. అవన్నియు వస్త్రమువలె పాతగిలును ఉత్తరీయమువలె వాటిని మడిచివేతువు. | 11 | **They** shall **perish**; but thou remainest; and they all shall wax old as doth a garment; Psa 102:26 Psa 102:26, Isa 51:6, Jer 31:36, Matt 24:35, Mark 13:31, Luke 21:33 |
| అవి వస్త్రమువలె మార్చబడును గాని నీవు ఏకరీతిగానే యున్నావు. నీ సంవత్సరములు తరుగవు అని చెప్పుచున్నాడు. | 12 | **And** as a vesture shalt thou **fold** them up, and they shall be changed: but thou art the same, and thy years shall not fail. Psa 102:26,27 Rev 6:14 |
| అయితే– నేను నీ శత్రువులను నీ పాదములకు పాదపీఠముగా చేయువరకు నా కుడిపార్శ్వమున కూర్చుండుము అని దూతలలో ఎవనిని గూర్చియైన ఎప్పుడైనను చెప్పెనా? | 13 | But to which of the angels said he at any time, Sit on my right hand, until I make thine enemies thy footstool? Psa 110:1, Matt 22:44, Luke 20:42, Acts 2:34, 1st Cor 15:25 |
| వీరందరు రక్షణయను స్వాస్థ్యము పొందబోవువారికి పరిచారము చేయుటకై పంపబడిన సేవకులైన ఆత్మలు కారా? | 14 | Are they not all ministering **spirits**, sent forth to minister for them who shall be heirs of salvation? Psa 34:7, Matt 18:10 |